


# మనం

చిత్తూరు | తిరుపతి | శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

4 పేజీలు

శుక్రవారం 17, జనవరి 2025





# శ్రీ మూలస్థాన ఎల్లమ్మతల్లికి పట్టు వస్త్రాలు సమర్పణ

**చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతులు**

**ఎమ్మెల్యే దంపతులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికిన ఆలయ అర్చకులు, టీటీడీ డిప్యూటీ ఈవో,ఈవో, ఉత్సవ కమిటి**

చంద్రగిరి జనవరి16 మనం న్యూస్ :చంద్రగిరి గ్రామదేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ సంక్రాంతి ఉత్సవాలలో భాగమైన కొండ చుట్టూ తిరునాళ్ల సందర్భంగా గురువారం ఉదయం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, సుధా రెడ్డి దంపతులు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు.ప్రతి ఏడాది కొండ చుట్టూ తిరునాళ్లకు తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి మూలస్థాన ఎల్లమ్మ వారికి పట్టు వస్త్రాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తూ ఉంది.అందులో భాగంగా గురువారం చంద్రగిరి పాతపేటలోని పురాతన కాలం నుంచి పూజలు అందుకుంటున్న కోదండ రామస్వామివారి ఆలయం నుంచి ఎమ్మెల్యే దంపతులు పట్టు వస్త్రాలను తీసుకొని బ్యాండ్ మేళాలు కేరళ వాయిద్యాలు నడుమ కోలాటాలు చెక్కల భజనలు ముందుకు సాగుతుండగా ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు

.ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతులకు మేళాతాళాల మధ్య పూర్ణ కుంభంతో ఆలయ అర్చకులు,ఈవో, ఉత్సవ కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. సారెను ఉత్సవ కమిటీకి అందజేశారు.అమ్మవారి ఆలయంలో ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు చేసారు. అమ్మవారి దర్శనం అనంతరం ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతులను ఆలయ అర్చకులు ఆశీర్వదించారు.ఆలయ కార్యనిర్వహణ అధికారి,ఉత్సవ కమిటీ చైర్మన్ తీర్థ ప్రసాదాలు అందజేశారు.




అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ చంద్రగిరి రాములవారి ఆలయం నుంచి అనేక సంవత్సరాలుగా సంక్రాంతి సందర్భంగా నిర్వహించే కొండచుట్టు మహోత్సవం నాడు శ్రీ మూలస్థాన ఎల్లమ్మ తల్లికి పట్టు వస్త్రాలు సమర్పిస్తున్నట్లు తెలిపారు.అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించే అవకాశం రావడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు.అమ్మవారి కృపాకటాక్షాలతో చంద్రగిరి ప్రాంతం అభివృద్ధి చెందగలదని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ చంద్రగిరి లో నిర్వహించే కొండ చుట్టు మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా జరిపించాలని తెలపారు.కొండచుట్టు మహోత్సవం నాడు వాహనం మోసే వారికి గత ఆలయ కమిటీ మీటింగ్ లో చెప్పిన విధంగా 60 మందికి బట్టలను ఎమ్మెల్యే నాని పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో ఈవో, ఉత్సవ కమిటీ చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి,కమిటీ సభ్యులు కూటమి పార్టీల నాయకులు,కార్యకర్తలు, మహిళలు, అధికారులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.



## తన కూతురితో మొదటి సంక్రాంతి చేసుకోనివ్వకుండా చేసారు

**చంద్రగిరి పోలీస్ స్టేషన్ వద్ద ఆవేదన వ్యక్తం చేసిన మంచు మనోజ్**

చంద్రగిరి జనవరి 16 మనం న్యూస్ : నా కూతురుతో మొదటి సంక్రాంతి కూడా చేసుకోనివ్వకుండా చేశారని సినీ నటుడు శ్రీ విద్యానికేతన్ విద్యాసంస్థల చైర్మన్ మంచు మోహన్ బాబు చిన్న కుమారుడు మంచు మనోజ్ చంద్రగిరి పోలీస్ స్టేషన్ ముందు

ఆవేదన వ్యక్తం చేశారు.చంద్రగిరి పోలీస్ స్టేషన్ లో డీఎస్పీ ప్రసాద్ రావు ,సిఐ సుబ్బరామిరెడ్డిలతో ఒక గంట పాటు కలిసి మాట్లాడారు.అనంతరం పోలీస్ స్టేషన్ వద్ద గురువారం మధ్యాహ్నం మంచు మనోజ్ తన సతీమణి భూమా మౌనికతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా సంక్రాంతికి వచ్చానని చెప్పారు.అయితే సంక్రాంతి జరుపుకునే అదృష్టాన్ని నాకు దూరం చేశారని ఆవేదం వ్యక్తం చేశారు.నా కుటుంబంలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని గానీ,యువ నాయకుడు,మంత్రి నారా లోకేష్ ను గానీ ఎమ్మెల్యే పులివర్తి నా నీతోపాటు ఎవరిని తాను అడగలేదని చెప్పారు.మంత్రి నారా లోకేష్ ని మర్యాదపూర్వకంగా కలవడానికి మాత్రమే తెలిపారు.తమ కుటుంబంలో మాట్లాడుకుంటే సర్దుకుపోయే సమస్యలు మాత్రమే ఉన్నాయన్నారు.నా ఫోటోలు వున్న ఫ్లెక్సీలను తొలగించడం,నాతో తిరగకూడదని బెదిరించడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు.పెద్దలైన అవ్వ తాతల సమాధుల వద్దకు వచ్చాను,గాని సమస్యలు సృష్టించడానికి రాలేదని చెప్పారు.వారు నాపై తప్పుడు ఫిర్యాదు చేశారని మండిపడ్డారు.ప్రెస్ మీట్ చివరలో కడుపునొప్పితో ఇబ్బంది పడుతూ మంచు మనోజ్ కనీళ్లు పర్యంతమయ్యారు. మనోజ్ ను చూసి ఆయన సతీమణి భూమ మౌనిక తట్టుకోలేక కళ్ళ నీళ్లు పెట్టుకున్నారు. మంచు మనోజ్ అనుచరులు పళణి, వినాయక లు తమ పైన విద్యానికేతన్ వద్ద భౌతిక ధాడులు జరిగాయనిచంద్రగిరి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

**ఈ నెల 20 వ తేదీ నుంచి ఫిబ్రవరి 2 వ తేదీ వరకు**


## జాతీయ కుష్టు నిర్మూలనా కార్యక్రమం

ఇంటింటి సర్వే నిర్వహణ

3

# తుమ్మలగుంటలో... ఘనంగా కల్యాణ వెంకటేశ్వరస్వామి పార్వేట ఉత్సవం..

తిరుపతి జనవరి 16 మనం న్యూస్: తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి పార్వేట ఉత్సవం గురువారం ఘనంగా జరిగింది. ఒక తిరుచ్చిలో శ్రీ మలయప్ప స్వామి, మరో తిరుచ్చిలో శ్రీకృష్ణ స్వామి వేంచేయగా.. పార్వేట మండపంలో పుణ్యాహవచనం, ఆరాధన, నివేదన చేసి హారతులు ఇచ్చారు. అనంతరం శ్రీకృష్ణస్వామి వారిని సన్నిధి యాదవ పూజ చేసిన చోటుకు తీసుకెళ్లి పాలు, వెన్న, హారతులు సమర్పించారు. ఆ తర్వాత శ్రీ మలయప్పస్వామి వారు కొంత దూరము పరుగెత్తగా.. ఆయన తరపున అర్చకులు బాణమువేసిన తర్వాత వెనక్కి వచ్చారు. ఇలా మూడుసార్లు చేశారు. ఆ తర్వాత తిరిగి ప్రధాన ఆలయం వద్దకు ఉత్సవ మూర్తులను తీసుకురావడంతో పార్వేట ఉత్సవం ముగిసింది. ఈ ఉత్సవంలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, చెవిరెడ్డి లక్ష్మీ దంపతులు హాజరయ్యారు.



**ఆలయంలో సుప్రభాత సేవ పునః ప్రారంభం**

పవిత్ర ధనుర్మాసకాలం మంగళవారం నాడు ముగియడంతో బుధవారం నుండి శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో సుప్రభాత సేవ పునః ప్రారంభమ్కొంది. గత ఏడాది డిశెంబరు 16 నుండి జనవరి 14 వరకు ఆలయంలో సుప్రభాతం స్థానంలో గోదా తిరుప్పావై పారాయణం జరిగిన విషయం విదితమే. సరిగ్గా నెల రోజుల విరామమం తరువాత శ్రీవారి సుప్రభాతసేవ పునః ప్రారంభం కావడం విశేషం.



## అన్న క్యాంటీన్ లను ప్రతిరోజు పర్యవేక్షించండి

**కమిషనర్ సూర్య తేజ**

నెల్లూరు, మనం న్యూస్, (కార్పోరేషన్ ): నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్లను సచివాలయ కార్యదర్శులు ప్రతిరోజు పర్యవేక్షించాలని కమిషనర్ సూర్య తేజ ఆదేశించారు. స్థానిక తడికల బజారు కూడలిలోని అన్న క్యాంటీన్ ను కమిషనర్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా క్యాంటీన్ లో ప్రజలకు అందుతున్న భోజన నాణ్యత, తాగునీరు, వంటశాల నిర్వహణ తదితర అంశాలను కమిషనర్ పరిశీలించారు. సచివాలయ ఆమెనిటీస్, మహిళా పోలీస్ కార్యదర్శులు ప్రతిరోజు తనిఖీ చేసి ఆహార నాణ్యత, మోతాదు తదితర అంశాలను క్రమం తప్పకుండా పరిశీలించాలని, నివేదికలను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు అందజేయాలని ఆదేశించారు. క్యాంటీన్ ప్రాంగణాలను అత్యంత పరిశుభ్రంగా ఉంచుకొని ప్రతిరోజు పారిశుధ్య నిర్వహణ పనులను చేపట్టాలని సూచించారు. ఆహారం సరఫరాకు అవసరమైన అదనపు వాహనాలను సిబ్బందిని నిర్వాహకులు ఏర్పాటు చేసుకోవాలని కమిషనర్ ఆదేశించారు క్యాంటీన్ నిర్వహణకు సంబంధించి ఎలాంటి సమస్యలు లేదా ఇతర వివరాలను తమ దృష్టికి తీసుకొని వస్తే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ. రామ్ మోహన్ రావు, ఇతర విభాగాల అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

**ఏటి పండుగ ఏర్పాట్లు పరిశీలించిన**

# రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నారాయణ

నెల్లూరు, మనం న్యూస్, (కార్పోరేషన్): అన్నదమ్ములు, కుటుంబ సభ్యుల మధ్య బంధాలు బలపడేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అన్నారు.

.గురువారం ఉదయం పెన్నా నది ఒడ్డున జరిగే గొబ్బెమ్మల నిమజ్జనోత్సవం (ఏటి పండుగకు) సంబంధించిన ఏర్పాట్లు ఆయన దగ్గరుండి క్షుణ్ణంగా పరిశీలించారు. .ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ ఏటి పండుగ ను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని తెలిపారు.



.కుటుంబ బంధాలు బలపడేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు,

.నేటి సాయంత్రం జరిగే గొబ్బెమ్మ నిమజ్జోత్సవం పండుగలో నెల్లూరు నుండే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుండి లక్షలాదిగా భక్తులు పాల్గొనే అవకాశం ఉన్నందున ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆదేశించడం జరిగిందన్నారు.

.ముఖ్యంగా పెన్నా నదిలో అవసరాన్ని బట్టి నీటిని విడుదల చేయాలని ఆదేశించామన్నారు..నీటిలో చెత్తాచెదారాలు తొలగించి శుభ్రపరచాలని, గజ ఈతగాళ్లను సిద్ధం చేయాలని, ఇక్కడ భక్తులు కూర్చుని తినుబండారాలు, భోజనాలు చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించామన్నారు. .ఈ ప్రాంతంలోనే జిల్లాలోని తొమ్మిది దేవాలయాల దేవత మూర్తులను ఏర్పాటు చేస్తారని, ఏటి పండుగకు వచ్చే భక్తులు ఆయా దేవతమూర్తులను దర్శించుకునేందుకు తగిన విధంగా బారికేడ్లను నిర్మించాలని సూచించారు. అలాగే పెన్నా బ్యారేజ్ పక్కన వాహనాల పార్కింగ్ కి అవసరమైన స్థలాన్ని కేటాయించాలని పోలీస్ శాఖ అధికారులకు సూచించామన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల వేదికను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

ఇరిగేషన్ మున్సిపల్ పోలీస్ తదితర శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చక్కగా చేశారని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు

నిన్న నవాబుపేట లో కనుమ పండుగ సందర్భంగా జరిగిన పార్వేటర్వేట తెప్పోత్సవానికి లక్షలాదిమంది భక్తులు విచ్చేసారని, గతంలో తాను మంత్రిగా ఉన్న సమయంలో బురద మయంగా ఉన్న కాలువకు అప్పటి మేయర్ అబ్దుల్ అజీజ్ సహకారంతో ఘాట్లను నిర్మించి సుందరంగా తీర్చిదిద్దామని గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్లు నాయకులు వివిధ శాఖల అధికారులు ఉన్నారు.



## జనసంద్రంగా మారిన పెన్నా తీరం

**ఏటి పండుగకు (గొబ్బెమ్మ నిమజ్జనోత్సవం) పెద్ద ఎత్తున పోటెత్తిన భక్తులు**

**గొబ్బెమ్మల పండుగకు హాజరైన పురపాలక శాఖ మంత్రి నారాయణ**

నెల్లూరు, మనం న్యూస్,(కార్పోరేషన్): మన పెద్దలు మన కందించిన అందించిన సంస్కృతి సాంప్రదాయాలను కొనసాగించాలని, తద్వారా కుటుంబ సంబంధాలు మెరుగుపడతాయని రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు గురువారం నగరంలోని పెన్నా నది ఒడ్డున జరిగిన (గొబ్బెమ్మల నిమజ్జోత్సవ) కార్యక్రమానికి ఆయన విచ్చేశారు.ప్రతి ఏడాది ప్రత్యేకించి నెల్లూరు నగరంలో పెన్నా నదిలో ఏటి పండుగ నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. భోగి సంక్రాంతి కనుమ పండగల అనంతరం పెన్నా నదిలో గొబ్బెమ్మలను

# టౌన్ ప్లానింగ్ విభాగంలో నూతన సంస్కరణలను తీసుకొచ్చాం

**రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ**

నెల్లూరు, మనం న్యూస్, (కార్పోరేషన్) దేశంలో ఎక్కడా లేనివిధంగా పట్టణాభివృద్ధి, టౌన్ ప్లానింగ్ విభాగాల్లో నూతన సంస్కరణలను రాష్ట్రంలో అమలు చేస్తున్నామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. గురువారం నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణ కాంత్, మున్సిపల్ కమిషనర్ సూర్య తేజ, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులు తదితరులతో కలిసి సమీక్ష నిర్వహించారు.



ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ వివిధ రాష్ట్రాల్లో టౌన్ ప్లానింగ్ విభాగాల్లో అనుసరిస్తున్న పద్ధతులను పరిశీలించి రాష్ట్రంలో సంస్కరణలను చేపట్టామన్నారు.

.దాదాపు 18 అంశాలలో మార్పులు చేసి ప్రజలకు అనుకూలంగా సులభతరం చేశామన్నారు.


.ఇంటి నిర్మాణదారులు, అలాగే లేఅవుట్ నిర్వాహకులు అత్యంత సులువుగా మున్సిపల్ అనుమతులు పొందేలా తయారుచేసామన్నారు. .దాంతో రియల్టర్లు, బిల్డర్లు, అపార్ట్మెంట్ నిర్మాణదారులు హర్షం వ్యక్తం చేశారన్నారు.

అదేవిధంగా నెల్లూరు నగర పాలక సంస్థలో వివిధ రకాల అనుమతుల కోసం పెండింగ్ లో ఉన్న 11 మంది దరఖాస్తుదారులను సమావేశానికి పిలిపించి పరిష్కరించే ప్రయత్నం చేశారు. వాటిలో ఏడు దరఖాస్తులను రెండు రోజుల్లోగా పరిష్కరించే విధంగా అధికారులకు సూచనలు జారీ చేశారు.

కొన్ని అంశాలకు సంబంధించి విజయవాడలోని పురపాలక శాఖ సెక్రటరీ, టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ల తో నేరుగా ఫోన్ ద్వారా మాట్లాడి అనుమానాలను నివృత్తి చేయించారు.

మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖలో తీసుకువచ్చిన సంస్కరణలను అమలు చేసే దశలో నెల్లూరు నగరపాలక సంస్థ ముందుండాలని ఈ సందర్భంగా అధికార్లకు సూచించారు. అనధికార లేఅవుట్లలో ప్రత్యేక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు.ఎవరి మీద ఎటువంటి కక్ష సాధించాలని ఉద్దేశం తమకు లేదన్నారు.లేఔట్ యజమానులు, వ్యాపారులు అన్ని అనుమతులు తీసుకుంటే, పన్నులు జీఎస్టీ తదితరాల ద్వారా ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతుందన్నారు.

ఈ సమావేశంలో ఆర్డిఓ అనూష , సిటీ ప్లానర్ హిమబిందు, డిప్యూటీ సిటీ ప్లానర్ పద్మజ హిమబిందు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడుగా చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ఎంపిక పట్ల హర్షం

చిన్నగొట్టిగల్లు జనవరి 16 మనం న్యూస్: వైయస్సార్సిపి ఉమ్మడి చిత్తూరు జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులుగా చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ఎంపిక పట్ల చిన్నగొట్టిగల్లు మండలం విద్యార్థి విభాగ అధ్యక్షులు నక్కా హరినాథ్ హర్షం వ్యక్తం చేశారు. గురువారం భాకరాపేట స్థానిక విలేకర్ల సమావేశంలో మండల విద్యార్థి విభాగ అధ్యక్షుడు నక్కా హరినాథ్ మాట్లాడుతూ ప్రజలకు విస్తృతంగా మెరుగైన సేవలు అందించడానికి యువత రాజకీయాలలోకి రావాలని కోరారు. వైయస్సార్సిపి ఉమ్మడి చిత్తూరు జిల్లా విద్యార్థి విభాగ అధ్యక్షులుగా చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి నియామకం యువతకు ఆదర్శప్రాయం అన్నారు. చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి నాయకత్వంలో వైఎస్ఆర్సిపి బలోపేతానికి తన వంతు అహర్నిశలుగా కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. చెవిరెడ్డి ఆధ్వర్యంలో చిన్నగొట్టిగల్లు మండలంలో వైస్సార్సీపీకి తాను అందించిన సేవలు గుర్తు చేస్తూ,యువత రాజకీయాల్లోకి వచ్చి ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా పయనించాలని ఆయన పలువురికి పిలుపునిచ్చారు. అనంతరం చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి శాలువాలను కప్పి పుష్పగుచ్చాలను అందించి తమ అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో వైఎస్ఆర్ విద్యార్థి విభాగం ఎస్వీ యూనివర్సిటీ అధ్యక్షులు ప్రేమ్ కుమార్,ముని,గణేష్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## బీసీ నాయకులు చే గురజాల జగన్మోహన్ కు ఘన సన్మానం.



గుడిపాల జనవరి 16 మనం న్యూస్ చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ పుట్టినరోజు సందర్భంగా మండలంలోని బీసీ నాయకులు వన్యకుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ సి ఆర్ రాజన్ సమక్షంలో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల కు గజమాల తో దుస్సాలవులతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గురజాల సి ఆర్ రాజన్ లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి బీసీలకు పెద్దపీట వేస్తున్నారని బీసీల సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తున్నారని తెలిపారు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడే బీసీల అభివృద్ధి జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు విజయ్ కుమార్ ఉదయ్ కుమార్ గోవింద గౌడ్ అర్జున్ గుణశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## మున్సిపాలిటీ కి సంబంధించి ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేసిన కార్యక్రమం

### మున్సిపల్ అధ్యక్షుడు రాజ్ కుమార్



కుప్పం జనవరి 16 మనం న్యూస్: కుప్పం మున్సిపాలిటీ కొత్తపేట 13 వార్డు లోని రాజమ్మ గారికి ముఖ్యమంత్రి సహాయ నిధి 8,80,000 చెక్కును ఆమెకే ఇవ్వడం జరిగింది. గత సంవత్సరం తన కుమారుడు వీరభద్ర అనారోగ్యంతో మృతి చెందగా ఆయన వైద్య ఖర్చు ఎక్కువగా అప్పులు తీసుకోవడం వలన. వారి యొక్క ఆర్థిక పరిస్థితి గోరంగా ఉండటం వలన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి తమ యొక్క ఆర్థిక స్థితిని గురించి అర్జీ ఇవ్వడంతో వెంటనే వారికి సీఎం సహాయ నిధికి మంజూరు చేసి ఇచ్చినందుకు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి మరియు ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ , ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రాజ్ కుమార్ కొత్తపేట ఇంచార్జ్ అప్పు కన్నన్ మహేంద్ర మణి సుకుమార్ తదితరులుపాల్గొన్నారు.

## రైతు సంక్షేమం కోసం పోరాడిన వ్యక్తి పాచిగుంట మనోహర్ నాయుడు...


### జీడి నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ సతీమణి శాంతి రెడ్డి....



ఎస్ఆర్ పురం జనవరి 16 (మనం న్యూస్) రైతు సంక్షేమం కోసం పోరాడిన వ్యక్తి రైతు నాయకుడు పాచిగుంట మనోహర్ నాయుడు అని గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ థామస్ గారి సతీమణి శాంతి రెడ్డి అన్నారు గురువారం గంగాధర్ నెల్లూరు మండలం పాచిగుంట గ్రామంలో పాచిగుంట మనోహర్ నాయుడు ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు పాచిగుంట మనోహర్ నాయుడు సమాధి వద్ద అలాగే పాచిగుంట మనోహర్ నాయుడు నివాసం వద్ద పాచిగుంట మనోహర్ నాయుడు చిత్రపటానికి నివాళులర్పించారు .. గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో పాచిగుంట మనోహర్ నాయుడు తెలుగుదేశం పార్టీకి పార్టీ అభివృద్ధికి ఎనలేని సేవలను చేశారని ఆయన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ థామస్ కుమారులు డాక్టర్ రాహుల్, రోషన్ , మనోహర్ నాయుడు కుమార్తె శిల్ప, మండల అధ్యక్షుడు స్వామి దాసు, మహిళ నాయకురాలు ఇందిరమ్మ, ఎస్ఆర్ పురం మండల అధ్యక్షుడు జయశంకర్ నాయుడు, జనసేన పార్టీ ఇన్చార్జి యుగంధర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## ప్రకృతి రైతుకు నామినేటెడ్ పదవిలో అవకాశం కల్పించండి: కొమ్మినేని దామోదర్ నాయుడు..!

చంద్రగిరి జనవరి 16 మనం న్యూస్ : ప్రకృతి రైతుకు టీటీడీ పాలక మండలి లో గాని, రైతు సాధికారిక సంస్థ లో గాని, వ్యవసాయ సలహా మండలి లో గాని నామినేటెడ్ పదవులలో ప్రకృతి రైతుకు ఒకసారి పదవి అవకాశం ఇవ్వాలని ప్రకృతి రైతు కొమ్మినేని దామోదర్ నాయుడు కోరారు. చంద్రగిరిలో ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో కొత్త ఆలోచనలతో వ్యవసాయ లాభసాటి తేవాలని రెండు ఆలోచనలు కనిపెట్టి పెట్టుబడి తగ్గించి అందులో మొదటిగా 50 రకములు అడవి ఆకుల కషాయమును వివిధ పంటలకు పారించి లాభసాటిగా చేసినాను. రెండవ విధానము అడవి జంతువులతో పంటల నష్టాన్ని తగ్గించుటకు రాత్రి సమయము నందు పొల ములో టార్చ్ లైట్ వెలుతురుతో తెలుగు విధానము కనుగొన్నాను. నా ఆలోచన విధానమును రాష్ట్రస్థాయి గల హై స్కూల్ ఆరవ తరగతి పిల్లల నుండి ప్రకృతి వ్యవసాయ విధానముతో పలు కూరగాయలను ఆకుకూరలను పండించుచు వారికి మధ్యాహ్నం భోజనంనకు సరిపడ్డ కూరగాయలు పండించు ఆలోచనతో ఈ విధానము ముందుగా మన చంద్రగిరి మండలం హై స్కూల్ నందు ప్రారంభించి తదుపరి రాష్ట్రస్థాయి పాఠశాలలకు తీసుకెళ్లి పిల్లలు ఆరోగ్యమును మరియు భూమి ఆరోగ్యమును కాపాడు విధానమును రాష్ట్రస్థాయి రైతులకు హైస్కూల్ లకు విధానము తెలుపుటకు నాకు రాష్ట్రస్థాయి అవకాశము కల్పించవలెనని కోరుచున్నాను. ఇందుకు సంబంధించి వినతి పత్రమును రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమర్పించుకున్నట్లు ఆయన తెలిపారు.



# మా కడుపులు కొట్టొద్దు - మా దుకాణాలు లాక్కోవద్దు

**హథిరాంజీ మఠం ఎదుట వ్యాపారులు నిరసన**



తిరుపతి, జనవరి 16: తరతరాలుగా తిరుపతి గాంధీ రోడ్డులో హథి రాంజీ మఠం నమ్ముకుని జీవనం సాగిస్తున్న తమ కడుపు కొట్టి దుకాణాలు లాక్కోవద్దని దుకాణదారులు అధికారులకు విజ్ఞప్తి చేశారు. తిరుపతి నగర 25 వ డివిజన్ కార్పొరేటర్ నరసింహ ఆధ్వర్యంలో గురువారం గాంధీ రోడ్డు లోని హథిరాంజీ మఠం ఎదుట దుకాణదారులు నిరసన వ్యక్తం చేశారు. కనుమ పండగ రోజున తమ దుకాణాలను ఖాళీ చేయాలని పోలీసులతో బుధవారం బెదిరింపులకు దిగారని దుకాణదారులు ఆరోపిస్తూ నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నరసింహ మాట్లాడుతూ 300 మంది దుకాణ దారులు గాంధీ రోడ్డులో హథిరాంజీ మఠం దుకాణాలను లీజుకు తీసుకుని నెల నెల అద్దె చెల్లిస్తూ వివిధ వ్యాపారాలను చేసుకుంటూ తమ కుటుంబాలను పోషించుకుంటున్నారని తెలిపారు. వేలకు వేల రూపాయలు దుకాణదారుల నుంచి మఠం అధికారులు వసూలు చేస్తున్నప్పటికీ దుకాణాలను మరమ్మతులు చేయకపోవడాన్ని గతంలో తాను మఠం అధికారులకు విజ్ఞప్తి చేశామని తెలిపారు. మఠం అధికారులు స్పందించకపోవడంతో దుకాణదారులు లక్షల రూపాయలు వ్యయం చేసి దుకాణాలను వారే స్వయంగా ఆధునికరించుకున్నారని తెలిపారు. దుకాణాలు మరమ్మత్తులు చేసుకున్న తర్వాత తాజాగా దుకాణాలు ఖాళీ చేయిస్తామని కనుమ పండుగ రోజు పోలీసులతో మఠంలో ప్రవేశించి కొంతమంది పోలీసులు వ్యాపారులను బెదిరించడం సరికాదన్నారు. దుకాణాలు ఖాళీ చేయించడానికి కుట్ర జరుగుతోందని విమర్శించారు. దుకాణదారులను ఖాళీ చేయించాలని ప్రయత్నం చేస్తే తీవ్ర ఆందోళన తప్పదని హెచ్చరించారు. మఠం భవనాలు చాలా దృఢంగా ఉన్నాయని తెలిపారు. మఠం భవనాలు కూల్చివేయాలన్నా, దుకాణాలు తొలగించాలన్న గాంధీ రోడ్డును పూర్తిగా మూసి వేయవలసి ఉంటుందని, ఇది ఎంతోమంది వ్యాపారుల జీవనోపాధి కి సంబంధించిన విషయమని గుర్తుంచుకోవాలన్నారు. కొంతమంది కుట్రలు చేస్తూహథిరాంజీ మఠం వ్యాపారాలను బెదిరిచ్చే దోరణంతో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వ్యాపారుల జోలికొస్తే ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దుకాణదారులు కుమార్, శీను, ఆలీ, కోదండ, దుర్గ, చిన్ని, సాదిక్, సుబ్రహ్మణ్యం, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్విమ్స్ ఆధ్వర్యంలో రామాపురం, వెంగళత్తూరులో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్

**జనవరి 17 నుండి నారాయణవనంలో...**



స్విమ్స్ ఆధ్వర్యంలో గురువారం పిచ్చాటూరు పిహెచ్ సి పరిధిలోని రామాపురం గ్రామ సచివాలయం, వెంగళత్తూరులోని విలేజ్ హెల్త్ క్లినిక్ లో ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు.

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సుల ద్వారా మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతోంది. పింక్ బస్సులో మహిళలు, పురుషులకు బిపి, షుగర్ పరీక్షలతోపాటు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ కోసం మామోగ్రామ్ పరీక్షలు ఉచితంగా చేశారు. ఈ శిబిరాల్లో మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు.

నారాయణవనంలో... జనవరి 17న తుంబూరు, పాలమంగళం.

జనవరి 20న అరణ్యం కండ్రిగ, కీళగరం.

జనవరి 21న కాశిమిట్ట, వెంకటకృష్ణ పాలెం.

జనవరి 23న భీమునిచెరువు, నారాయణవనం-3.

జనవరి 24న ఎరికంబట్టు, నారాయణవనం-2.

జనవరి 27న కొండలచెరువు.

ఈ కార్యక్రమంలో పిచ్చాటూరు వైద్యాధికారి డాక్టర్ హమీద్, స్విమ్స్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ హరిత, డాక్టర్ చైతన్య భాను, ఎంపిటిసి బేబమ్మ, సర్పంచులు సుమతి, అన్నాదురై, పంచాయతీ కార్యదర్శులు పి.పూర్ణిమ, మాధవి, స్థానిక నాయకులు టి.ప్రతాప్ రెడ్డి, ఎంఎల్ హెచ్ పిలు సి.బిందు, శరత్ బాబు, ఏఎన్ఎంలు ఎస్.హెప్సిబ, సి.కల్పన, స్థానిక వైద్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# కోడి గిత్తలకు హుషారు యువకులకు బేజారు



వెదురుకుప్పం. మనం న్యూస్ జనవరి 12: వెదురు కుప్పం మండలం బ్రాహ్మణపల్లి లో గ్రామస్తులు సంక్రాంతి సందర్భంగా ముందస్తుగా గురువారం పశువుల పండుగను వైభవంగా నిర్వహించారు. ఉదయం చుట్టుపక్క గ్రామాల నుంచి పెద్ద ఎత్తున ఎద్దుల యజమానులు తమతమ ఎద్దుతో పాత వేపకుప్పంకు చేరారు. అధిక సంఖ్యలో పశు వులు రావడంతో గ్రామంలోసందడి నెలకొంది. మధ్యాహ్నంగ్రామ నడివీధిలో అల్లిని ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు.

యువకుల మధ్యలో వెళుతుంటే యువకులు కాలు దువ్వి ఎలాగైనా ఆ పశువులను పట్టేందుకు ప్రయత్నించిన యువకులు విఫలమయ్యారు. ఎద్దులకు.. యువకులుకు మధ్య పోటీ హోరాహోరీగా జరిగింది. మిద్దేలపైన, చెట్లు పైన, ప్రహరీ గోడల పైన, పొలాల వెంట ఎక్కడ చూసినా గ్రామం జనంతో నిండిపోయింది. సుధూర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు పండుగను విజయవంతం చేశారు. పశువుల పండుగలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూసిన గ్రామస్తులకు యువకులు గ్రామ పెద్దలు సంతోషంగా జరపడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్దలు యువకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించడం పై ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి

**16 జనవరి 2025 నుండి 15 ఫిబ్రవరి 2025 వరకు 36 వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్**

**రహదారి భద్రతా మాసోత్సవాలకు సంబంధించి గోడపత్రికలు, బ్యానర్లు,కరపత్రాలను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్**




తిరుపతిటౌన్, జనవరి16,మనం న్యూస్ : మోటార్ వాహన చట్టం 1988 ప్రకారం అమలు చేయవలసిన నిబంధనలకు సంబందించిన రహదారి భద్రత, హెల్మెట్ ధారణ, రహదారి నియమ నిబంధనల ట్రాఫిక్ సిగ్నల్స్ కు సంబంధించి ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు.

గురువారం సాయంత్రం స్థానిక కలెక్టర్ చాంబర్ నందు జనవరి 16 నుండి ఫిబ్రవరి 15 వరకు రవాణా శాఖ వారిచే నిర్వహించనున్న 36వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు - 2025 నిర్వహణకు సంబంధించి గోడపత్రికలు, బ్యానర్లు, కరపత్రాలను రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ తో కలిసి జిల్లా కలెక్టర్ విడుదల చేసారు.

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మోటర్ వాహనాల నిబంధనలకు సంబంధించి ద్విచక్ర వాహనం నడుపుతున్నప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం, చిన్న, మధ్య, భారీ వాహనాలు డ్రైవింగ్ చేయునప్పుడు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, డ్రైవింగ్ లో సెల్ ఫోన్ వినియోగం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదని, అధిక బరువు తీసుకెళ్లటం, అతివేగంగా వెళ్లడంపై తదితర అంశాలపై జిల్లా వ్యాప్తంగా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వారిని చైతన్యవంతులుగా చేసి ప్రమాద రహిత డ్రైవింగ్ చేయడమే ప్రధాన లక్ష్యంగా డ్రైవర్లు ముందుకు వెళ్ళేలా చూడాల్సిన బాధ్యత సంబందిత అధికారులైన రవాణా, పోలీసు శాఖల పై ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈరోజు నుంచి 15-02-2025 వరకు నిర్వహించబోయే రహదారి భద్రత మాసోత్సవాల కార్యక్రమాలను జిల్లావ్యాప్తంగా జాగ్రత్తగా పర్యవేక్షించాలని రవాణాశాఖ అధికారి మురళీమోహన్ ను కలెక్టర్ ఆదేశించారు.

36వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు ప్రధాన శీర్షికగా " రహదారి భద్రత ప్రచారం - శ్రద్ధ వహించండి" అని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని తదనుగుణంగా రహదారి భద్రతపై పలు రకాల వాహనదారులకు మరియు కాలేజీ విద్యార్థులకు మోటార్ వాహనాల నిబంధనల అంశాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తూ ప్రచారం చేస్తామని కలెక్టర్ కు జిల్లా రవాణా అధికారి శాఖ అధికారి తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో రవాణా శాఖ మోటార్ వాహన తనిఖీ అధికారులు సుబ్రహ్మణ్యం, మోహన్ కుమార్, ఆంజనేయ ప్రసాద్, వెంకటరమణ నాయక్, ఆంజనేయవర్మ మరియు పరిపాలన అధికారి శ్రీనివాసులు సంబందిత అధికారులు పాల్గొన్నారు.

## ఈ నెల 20 వ తేదీ నుంచి ఫిబ్రవరి 2 వ తేదీ వరకు

# జాతీయ కుష్టు నిర్మూలనా కార్యక్రమ ఇంటింటి సర్వే నిర్వహణ

**జిల్లా కలెక్టర్**




చిత్తూరు,జనవరి 16: ఈ నెల 20 వ తేదీ నుంచి ఫిబ్రవరి 2 వ తేదీ వరకు జాతీయ కుష్టు నిర్మూలనా కార్యక్రమంలో భాగంగా ఇంటింటి సర్వే నిర్వహణను పక్కాగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు.

గురువారం సాయంత్రం జిల్లా సచివాలయంలోని కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు సంబందించి జాతీయ కుష్టు నిర్మూలనా కార్యక్రమ ఇంటింటి సర్వే(లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్) గోడపత్రికలను మరియు బ్యానర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..... జిల్లాలో కుష్టు వ్యాధిని పూర్తిగా నిర్మూలించే కార్యక్రమంలో భాగంగా ప్రారంభ దశలోనే దీనిని గుర్తించి సరైన వైద్య చికిత్స అందించడం ద్వారా కుష్టు వ్యాధి వ్యాప్తి చెందకుండా ఉంటుందని అందుకు అనుగుణంగా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పనిచేయాలన్నారు. ఇందుకు ప్రభుత్వం చేపట్టిన జాతీయ కుష్టు నిర్మూలనా కార్యక్రమ ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని (ఈ నెల 20 వ తేదీ నుంచి ఫిబ్రవరి 2 వ తారీఖు వరకు) పకడ్బందీగా క్షేత్ర స్థాయిలో నిర్వహించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ వ్యాధికి సంబంధించిన లక్షణాలు, చికిత్స, నివారణ చర్యలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. స్వయం సహాయక సంఘ మహిళలకు అవగాహన కల్పించాలని, ప్రతి పాఠశాలలో ప్రతి విద్యార్థిని తనిఖీ చేసి ఈ వ్యాధికి సంబందించిన లక్షణాలను ఉంటే గుర్తించాలన్నారు. ఈ వ్యాధిని ముందుగా గుర్తించడం ద్వారా అంగవైకల్యాన్ని నివారించవచ్చునని, ఈ వ్యాధిని ఎం డి టి చికిత్సతో పూర్తిగా నయం చేయవచ్చునని సూచించారు. జిల్లాలోని ప్రతి ఇంటిని సర్వే చేసి వ్యాధి ఉన్నవారిని గుర్తించాలన్నారు. సర్వే నిమిత్తం క్షేత్ర స్థాయిలో ఆశా, ఏ ఎన్ ఎం లు వైద్య సిబ్బందికి ఇంటి వద్దకు వచ్చిన సమయంలో ప్రజలు పూర్తిగా సహకరించాలని, తద్వారా జిల్లాలో కుష్టు వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు అవకాశాలు కలవన్నారు.

వ్యాధి లక్షణాలు: ప్రజల ఒంటిపై స్పర్శ లేని మచ్చలు, గోధుమ రంగు మచ్చలు, నరాలు, బుడిపేలు, చర్మం మందంగా కానీ మెరిసినట్లుగా కానీ ఉన్నచో, కనుబొమ్మ వెంట్రుకలు రాలిపోవుట కానీ, కనురెప్పలు మూతపడక పోవడం, ముక్కు నుంచి రక్తం కారటం, ముక్కుదిబ్బడ, అరికాలు అరచేతులను తిమర్లుగా ఉండటం, చల్లని వేడి వస్తువులను గుర్తించలేకపోవడం, చెప్పులు జారిపోవడం లాంటి సూచనలు ఎవరికైనా ఉంటే సర్వే వారికి తెలియజేసి లేప్రసి గుర్తించిన వెంటనే తగిన చికిత్స తీసుకొన్నచో పూర్తిగా నయం అవుతుందని తెలిపారు. ఈ గోడ పత్రికల ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ జి విద్యాధరి, అసిస్టెంట్ కలెక్టర్ హిమ వంశీ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధారాణి, ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటప్రసాద్, డాక్టర్ హనుమంతరావు తదితర అధికారులు పాల్గొన్నారు.

## గ్రామ దేవత సత్తమ్మకు పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే పులివర్తి నాని

రామచంద్రపురం:రామచంద్రపురం మండలంలోని అనుపల్లి గ్రామం లోని గ్రామ



దేవతలైన శ్రీ సత్తెమ్మ తల్లికి సంక్రాంతి పండుగలో కనుమన పండుగ సందర్భంగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని బుధవారం రాత్రి 10 గంటలకు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నానికి స్థానిక టిడిపి నాయకులు, గ్రామస్తులు అనుపల్లి గ్రామాలలో మంగళ వాయిద్యాలు, బాణా సంచాలు పేలుస్తూ, గజ పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు ఈ క్రమంలోనే ఎమ్మెల్యే పులివర్తి నాని గ్రామ దేవత అయిన సత్యమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.. గ్రామస్తులు ఎమ్మెల్యే పులివర్తి నానిని దృశ్యాలతో సన్మానించి అమ్మవారి తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక దైవచింతన పెంపొందించుకోవాలని కోరారు. భక్తి ముక్తికి మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు ఎం తిరుమలరెడ్డి, మాజీ ఎంపీపీలు డి బిందు మాధవి, టి కేశవులు నాయుడు, చేకూరి జనార్దన్ చౌదరి, చేకూరి వెంకట ప్రసాద్, టిడిపి నాయకులు ఎన్ మునిరత్నం నాయుడు, ఆకా దేవరాజులు బొడ్డు ముని రాజా, లో శెట్టి రూపు రాయల్, నేస్తనూరి రాము, బండి విజయ్ కుమార్ రెడ్డి, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి బీగాల అరుణ, చిట్టిబాబు, గజ్జల మహేష్, బండి దేవరాజు రెడ్డి, అప్పన కుమార్,, మహిళలు, యువత, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీటీఎం గ్రామంలో ఘనంగా సంక్రాతి, కనుమ పండుగ


**-సంబరాల్లో పాల్గొన్న ఎంపిపి రెడ్డెమ్మ వెలుగుచంద్ర, సర్పంచ్ ఆనంద్ పార్థసారథి**





మదనపల్లి, జనవరి 16, మనం న్యూస్ : మదనపల్లి మండలం సిటీఎం గ్రామంలో సంక్రాతి, కనుమ పండుగను గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో రెడ్డమ్మ వెలుగు చంద్ర, సర్పంచ్ ఆనంద్ పార్థసారథిలు పాల్గొని గ్రామస్తులతో ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో సంక్రాతి పండుగ బంధువులు, మిత్రులు అందరూ కలసి జరుపుకోవడం, మన తెలుగు పండుగలను, సంప్రదాయాలను నేటి తరం పిల్లలకు తెలియజేయడం మన బాధ్యత అన్నారు.

## శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న ఇండియన్ క్రికెట్ ఫీల్డింగ్ కోచ్, తెలుగు సినీ యాక్టర్



రేణిగుంట జనవరి 16,2025: ఇండియన్ క్రికెట్ టీం ఫీల్డింగ్ కోచ్ దిలీప్ ,ప్రముఖ సినీ యాక్టర్ షఫీ రేణిగుంట లోని శ్రీ శ్రీ శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయానికి గురువారం నాడు విచ్చేశారువీరికి ఆలయ పీఠాధిపతి మూర్తి స్వామి ప్రత్యేక పూజలను అందించి అమ్మవారి ఆశీస్సులను అందించారు అమ్మవారిని దర్శించుకోవడం ఆనందాన్ని కలిగించిందన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, రేణిగుంట బిజెపి నాయకులు రాజా రాయల్, జై ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు

## రైతుల పొలాలకు దారి ఏర్పాటు



వి కోట జనవరి 16 మనం న్యూస్: వి కోట మండలం తోటకనుమ గ్రామపంచాయతీ కస్తూరి నగరం రైతులు పంట పొలాలకు వెళ్లడానికి దారి సమస్య ఉందని వి కోట తాసిల్దార్ పార్వతి దృష్టికి తీసుకువచ్చారు ఎమ్మార్వో తక్షణమే రెవెన్యూ, పోలీసుల తో కలిసి పొలాల వద్దకు వెళ్లి రైతులతో మాట్లాడి రికార్డులు పరిశీలించారు రైతులకు, పట్టాదారులకు నచ్చజెప్పి . ఒప్పించి 15 అడుగుల వెడల్పుతో దారి ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ఆర్ ఐ మోహన్ రెడ్డి , ఎస్సై బాబు , వీఆర్వో మునిరత్నం, సర్వేర్లు తదితరులు పాల్గొన్నారు

## ఫ్జల్‌గంజ్‌లో బీదర్ దోపిడి దొంగల ఫైరింగ్.. ఒకరికి గాయాలు




అఫ్జల్‌గంజ్‌లో కాల్పుల కలకలం చెలరేగింది. ప్రైవేట్ ట్రావెల్స్ మేనేజర్‌పై దుండగుల కాల్పులు జరిపారు. కాల్పులు జరిపినవారిని బీదర్ ఏటీఎం దొంగల ముఠాగా పోలీసులు తేల్చారు. ఉదయం బీదర్‌లో భారీ దోపిడీకి పాల్పడ్డారు దొంగలు. ఏటీఎంలో డబ్బులు నింపేందుకు వచ్చిన వాహనంపై కాల్పులు జరిపి.. ఇద్దరు గార్డులను చంపి.. సొత్తు ఎత్తుకెళ్లారు.

బుధవారం ఉదయం బీదర్?లో ఏటీఎంలో డబ్బులు జమచేసే వాహనంపై దాడి చేసి.. ఇద్దరు గార్డులను చంపి సొత్తు దోచుకుపోయిన దొంగలు హైదరాబాద్?లోనూ కలకలం రేపారు. దొంగలను వెతుక్కుంటూ వచ్చిన బీదర్ పోలీసులపై దుండగులు కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనలో ఇద్దరికి గాయాలు కాగా, ముఠాలో ఓ వ్యక్తిని పోలీసులు పట్టుకున్నట్లు సమాచారం. సిటీలోని అఫ్జల్‌గంజ్‌లో సాయంత్రం ఈ ఘటన చోటు చేసుకుంది. బీదర్‌లో సొమ్ము కాజేసిన దొంగలు.. హైదరాబాద్‌లోని అఫ్జల్‌గంజ్ వచ్చి రాయ్?పూర్ వెళ్లేందుకు టికెట్ బుక్ చేసుకున్నారు. సాయంత్రం వారు బస్ కోసం ఉన్న సమయంలో ట్రావెల్స్ మేనేజర్‌కు అనుమానం వచ్చి బ్యాగ్ చెక్ చేసేందుకు యత్నించాడు. అతనితో మాట్లాడుతుండగానే.. బీదర్ పోలీసులు రావడంతో వారిపై రెండు రౌండ్లు ఫైరింగ్ జరిపారు దుండగులు. ముఠా జరిపిన కాల్పుల్లో ట్రావెల్స్ మేనేజర్ జహంగీర్ కడుపులోకి బుల్లెట్ దూసుకెళ్లింది. అతడ్ని ఉస్మానియా ఆసుపత్రికి తీసుకెళ్లారు.

ప్రత్యక్ష సాక్షి అహ్మద్ చెప్పిన వివరాల ప్రకారం.. మధ్యాహ్నం సమయంలో ఇద్దరు వ్యక్తులు వచ్చి రోషన్ ట్రావెల్స్?లో టికెట్లు రాయపూర్?కు బుక్ చేశారు. తిరిగి సాయంత్రం ఏడు గంటలకు ట్రావెల్స్ ఆఫీసు వద్దకు వచ్చారు. అక్కడ నుంచి వారిని మినీ బస్సుల్లో బస్సులు ఆగే పాయింట్ వద్దకు తీసుకెళ్లడానికి సిద్ధమయ్యారు. ఇదే సమంయలో ట్రావెల్స్ సిబ్బంది అనుమానంగా ఉన్న బ్యాగ్ చెక్ చేయడానికి ట్రై చేశారు. అదే అయితే వారు డబ్బులు తీసి ట్రావెల్స్ సిబ్బందికి ఇవ్వడానికి ప్రయత్నించారు. ఈ క్రమంలో అదే మినీ బస్సులో ఉన్న కర్ణాటక పోలీసులు తాము పోలీసులమని ట్రావెల్స్ సిబ్బందికి చెప్పారు. దీంతో తత్తరపాటుకు గురైన దొంగలు బ్యాగులో నుంచి తుపాకీ తీసి కాల్పులు జరపారు. దీంతో మేనేజర్ జహంగీర్?కు పొత్తికడుపుతో పాటు కాలికి గాయాలయ్యాయి.

## పిల్లలు లేకపోతే ఎన్నికల్లో పోటీకి అర్హతే లేదు..

### జనాభా పెంపుపై చంద్రబాబు కీలక వ్యాఖ్యలు



ఏపీ వృద్ధి రేటు అంచనాలపై ప్రజెంటేషన్ ఇచ్చిన సీఎం.. జనాభా వృద్ధి అంచనాలు ఎలా ఉండబోతున్నాయనే అంశాలను వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి కనీసం ఇద్దరు పిల్లలు ఉండడం తప్పనిసరి చేయాలనే ఆలోచనలో ఉన్నాం.. గతంలో ఇద్దరికంటే ఎక్కువ..

ఒకప్పుడు జనాభా నియంత్రించాల్సిన అవసరం ఉందని చెప్పిన సీఎం చంద్రబాబు.. కొన్నేళ్ల నుంచి జనాభా పెరగాల్సిన అవసరం ఉందని పదే పదే చెబుతున్నారు. కార్యక్రమం ఏదైనా.. ఈ విషయాన్ని ప్రముఖంగా ప్రస్తావిస్తున్నారు. జనాభా పెరగాల్సిన అవసరం ఉందని.. ప్రజలంతా ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకోవాలన్నారు. తాజాగా ఏపీ వృద్ధి రేటు అంచనాలపై ప్రజెంటేషన్ ఇచ్చిన సీఎం.. జనాభా వృద్ధి అంచనాలు ఎలా ఉండబోతున్నాయనే అంశాలను వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి కనీసం ఇద్దరు పిల్లలు ఉండడం తప్పనిసరి చేయాలనే ఆలోచనలో ఉన్నాం.. గతంలో ఇద్దరికంటే ఎక్కువ పిల్లలు ఉన్నవారు అనర్హులని చట్టం తీసుకువచ్చాం.. ఇప్పుడు కనీసం ఇద్దరు పిల్లలు ఉండాలని కొత్త నిబంధన తీసుకురావాలని పరిశీలిస్తున్నామని అన్నారు.

స్వర్ణాంధ్ర విజన్ 2047 ప్రణాళికతో ముందుకు సాగుతామన్న చంద్రబాబు.. అప్పటి జనాభా అంచనాలు డేంజర్ బెల్స్ మోగిస్తున్నాయని అన్నారు. 2051 నాటికి ఏపీ జనాభా 5 కోట్ల 42 లక్షల మాత్రమే ఉంటుందన్న అంచనాలను ప్రస్తావించారు. ఇది ఒక రకంగా ప్రమాదకరమైన అంశమన్నారు. 2011లో 4.95 కోట్లుగా ఉన్న ఏపీ జనాభా.. 2016లో 5.16 కోట్లు, 2021లో 5.29 కోట్లు, 2026లో 5.38 కోట్లు, 2031లో 5.42 కోట్లు, 2036లో 5.44 కోట్లు, 2041లో 5.42 కోట్లు, 2046లో 5.42 కోట్లు, 2051లో 5.41 కోట్లుగా ఉండొచ్చన్న అంచనాలను వివరించారు. 2031 నుంచే జనాభా తగ్గుదల మొదలుకావొచ్చన్నారు. దేశ జనాభా సైతం 2051 నుంచి తగ్గుముఖం పడుతుందనే అంచనాలు ఉన్నాయన్నారు.

జనాభా అనేది కూడా ఒక ఆస్తి అని.. దానిని కూడా పెంచాల్సిన అవసరం ఉందన్నారు చంద్రబాబు. సంపదను సృష్టించే క్రమంలో జనాభాను నిర్లక్ష్యం చేస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఆందోళన వ్యక్తం చేశారు. పెద్ద పెద్ద రోడ్లు, ఎయిర్‌పోర్టులు ఉన్నా.. వాటిలో జనం ఉండరన్నారు.

జనాభా పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దృష్టి పెట్టామన్న చంద్రబాబు.. సర్పంచ్, మేయర్, మున్సిపల్ కౌన్సిలర్ లాంటి స్థానిక సంస్థల పదవులకి ఇద్దరి కంటే తక్కువ పిల్లలున్న వారిని అనర్హులుగా ప్రకటించే నిర్ణయం తీసుకోబోతున్నామన్నారు. దీనిపై కసరత్తు జరుగుతోందన్నారు.

## వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

**ఎన్ సి డి-సి డి స్క్రీనింగ్ సర్వే ను పక్కాగా నిర్వహించండి:: జిల్లా కలెక్టర్**




చిత్తూరు,జనవరి 16: వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా సచివాలయం లోని సమావేశపు మందిరము నందు కలెక్టర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో మరియు మెడికల్ ఆఫీసర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. క్షేత్ర స్థాయిలో పిల్లలకు వేసే వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పకడ్బంది గా నిర్వహించాలని, ఇంకా టీకాలు వేసుకోని పిల్లల జాబితాను డాక్టర్లు సిద్ధం చేయాలని,ఏఎన్ఎం లు నిర్వహించే రిజిస్టర్ లను తనిఖీ చేసి ర్యాండమ్ గా పిల్లల తల్లిదండ్రులతో వ్యాక్సినేషన్ విషయమై మాట్లాడి నిర్ధారించుకోవాలన్నారు.వ్యాక్సినేషన్ చేయాల్సిన పిల్లలందరికి తప్పనిసరిగా టీకాలు వేసేలా మెడికల్ ఆఫీసర్లు పర్యవేక్షణ ఉండాలన్నారు. గర్భిణీ స్త్రీలలో రక్త హీనత ఉన్న మహిళలను గుర్తించి దీని నివారణకు తగిన విధంగా వారు తీసుకోవాల్సిన పోషకాహారం మరియు వైద్య సలహాలను, సేవలను అందివ్వాలన్నారు. బరువు తక్కువ గల పిల్లలు,ఎదుగు దల లేని పిల్లల జాబితాను సిద్ధం చేసి ఐ సి డి ఎస్ శాఖతో సమన్వయం చేసుకొని ఈ పిల్లలకు అందించాల్సిన వైద్య సేవలను సకాలంలో అందించి పోషకాహార ప్రాదాన్యతను వారి తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. ప్రతి పి హెచ్ సి నందు క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి, వ్యాధి నిర్ధారణ అయిన వారికి వైద్య సేవలు అందేలా ఏ ఎన్ ఎంలు, ఆశాలు వీరి ఆరోగ్య స్థితి గతులను ఎప్పటికప్పుడు పరిశీలించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఎన్ సి డి-సి డి స్క్రీనింగ్ సర్వే పగడ్బందీగా నిర్వహించాలని, ఈ సర్వే ప్రక్రియలో ఎదురయ్యే సమస్యలనుఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు. జననీ సురక్షా యోజన, ప్రధానమంత్రి మాతృత్వ వందన లలో పెండింగ్ కేసుల జాబితాలను సిద్ధం చేయాలని, ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధారాణి,ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట ప్రసాద్, డిఐఓ డాక్టర్ హనుమంతరావు, హాస్పిటల్స్ సూపరిండెంట్లు, మెడికల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## హెల్తీ, వెల్దీ, హ్యాపీ ఫ్యామిలీలే ధ్యేయం

**సీఎం చంద్రబాబు పక్కా ప్లానింగ్**

కుటుంబం వృద్ధి చెందితేనే దేశం సుభిక్షంగా ఉంటుంది. అందుకే.. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఫ్యామిలీలే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు ఏపీ సీఎం చంద్రబాబు. సంపద సృష్టిలో ఆల్‌టైమ్ రికార్డులు క్రియేట్ చేస్తామని, జీఎస్‌డీపీ వృద్ధి రేటును ఉరకలెత్తిస్తామని హామీ ఇచ్చారు. ఇందుకోసం పక్కా ప్లానింగ్‌తో ముందుకెళ్తున్నాం.. అన్నారు. నేనొస్తే అభివృద్ధి జరుగుతుందని ప్రజలు నమ్మారు.. ఆ నమ్మకాన్ని వమ్ము చేసుకోను అని ప్రామిస్ చేశారు స్వర్ణాంధ్ర స్వాప్నికుడు చంద్రబాబు. దశకంలోనే ఆర్థిక, ఐటీ సంస్కరణల్ని అందిపుచ్చుకున్నాం.. వాటి ఫలాలు ఇప్పుడు ఆస్వాదిస్తున్నాం.. ఇప్పుడు మలి దశ సంస్కరణలకు టైమొచ్చింది అంటున్నారు ఏపీ సీఎం చంద్రబాబు. విద్యుత్, ఓపెన్ స్కై పాలసి, గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టులు.. ఇలా అనేక రంగాల్లో మౌలిక సదుపాయాలకు శ్రీకారం చుట్టామన్నారు. కుటుంబ వ్యవస్థ బలంగా ఉంటేనే దేశం బలంగా ఉంటుందన్నదే తమ ప్రభుత్వ మూల సిద్ధాంతం అన్నారు. రాష్ట్ర వృద్ధిరేటు. ఆదాయార్జన అంశాలపై సమీక్షించాక సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఎం మాట్లాడారు.



## వైయస్ఆర్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి కి ఘన సన్మానం

తిరుపతి రూరల్: వైయస్ఆర్ విద్యార్థి,యువజన సంఘాల ఆధ్వర్యంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా వైయస్ఆర్ విద్యార్థి విభాగం అధ్యక్షులు గా నియమితులైన శ్రీ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి డా.బి.ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థి, యువజన సంఘ నేతలు శాలువా, గజమాల తో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి మాట్లాడుతూ దివంగత సీఎం డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పేద విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ల ,అందించి డాక్టర్లు,ఇంజనీర్లు,అయ్యేందుకు తోడ్పాటు అందించడమే కారణమని చెప్పారు.మొదటి నుంచి రాష్ట్రంలోని విద్యార్థులు యువత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వైపు నిలుస్తున్నారని తెలిపారు.మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి కూడా రాష్ట్రంలో సచివాల వ్యవస్థ ద్వారా ఎంతోమంది సచివాలయ ఉద్యోగులు ,వాలంటీర్లుగా ,ఉద్యోగ అవకాశాలు కల్పించాలని గుర్తు చేశారు.భవిష్యత్తులోనూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి విద్యార్థులు యువత మద్దతుగా నిలవాలని కోరారు.అదే విధంగా త్వరలో యూనివర్సిటీ కమిటీలు పూర్తి స్థాయి లో జిల్లా కమిటీలు,నియోజకవర్గం స్థాయి కమిటీలు పూర్తి చేస్తామని విద్యార్థుల సమస్యల పట్ల పూర్తి స్థాయిలో కృషి చేస్తామని యూనివర్సిటీ ఖాళీగా ఉన్నటువంటి అధ్యాపక ఉద్యోగాలను వెంటనే పూర్తి చేయాలని ప్రభుత్వంని కోరారు. ఎంతో మంది పేద విద్యార్థులు రియంబర్స్మెంట్ కోసం ఎదురు చూస్తున్నారని వాటి విడుదల కోసం విద్యార్థులతో కలిసి ఉద్యమం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో డా. బి. ఓబుల్ రెడ్డి,కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి,చెంగల్ రెడ్డి,ప్రదీప్,భూపాల్, కిరణ్, నవీన్ కుమార్ రెడ్డి, పార్థసారథి, రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## చంద్రగిరి కొండ చుట్టు ఉత్సవంలో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి

**సాదరంగా స్వాగతం పలికిన గ్రామ పెద్దలు**





చంద్రగిరి జనవరి 16 మనం న్యూస్:చంద్రగిరి శ్రీ మూలస్థాన ఎల్లమ్మతల్లి సంక్రాంతి ఉత్సవాల్లో ప్రధాన ఘట్టమైన కొండ చుట్టు మహోత్సవం గురువారం రాత్రి అత్యంత వైభవంగా జరిగింది. కొండ చుట్టు ఉత్సవాన్ని తిలకించడానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. చంద్రగిరిలోని ద్రౌపతీ సమేత ధర్మరాజులు, మిట్ట మీద గంగమ్మ, అంకాలమ్మ, వేశాలమ్మ, నడివీధి గంగమ్మలతో పాటు గ్రామ దేవతలు అంతా కలసి ఊరేగింపుగా బయలుదేరే కొండ చుట్టుకు చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి హాజరయ్యారు. చంద్రగిరి పట్టణంలోని ధర్మరాజుల గుడి వద్దకు చేరుకున్న హర్షిత్ రెడ్డికి గ్రామ పెద్దలు సాదర స్వాగతం పలికి స్వామి, అమ్మవార్ల దర్శనంను దగ్గరుండి చేయించారు. అనంతరం ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం ఊరేగింపుకు సిద్ధంగా వున్న దేవతల రూపాలను తిలకించిన హర్షిత్ రెడ్డి ఆయా వాహనాల వద్దనున్న పూజారిలు హారతులు అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలు పాల్గొన్నారు.

## సభ్యత్వాలలో కోటి మైలు రాయి దాటి టీడీపీ చరిత్ర సృష్టించింది.

**మొదటి రెండు స్థానాల్లో నెల్లూరు నగరం, ఆత్మకూరు లు ఉండటం సంతోషం.**

**ఏపీ వక్ఫ్ బోర్డ్ ఛైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్**



నెల్లూరు, మనం న్యూస్: సభ్యత్వాలలో కోటి మైలురాయి దాటి తెలుగుదేశం పార్టీ చరిత్ర సృష్టించిందని ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ గురువారం పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు కోటి దాటడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఒక్క ఆంధ్రప్రదేశ్ లోనే 1 కోటికి పైగా ప్రజలు పార్టీ క్రియాశీలక సభ్యత్వం తీసుకొని టీడీపీ పట్ల వారికి ఉన్న విశ్వసనీయత, విధేయతను చూపారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మొదటి రెండు స్థానాల్లో నెల్లూరు పార్లమెంట్ పరిధిలోని నెల్లూరు నగరం, ఆత్మకూరు నియోజకవర్గాలు ఉండడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. టిడిపి సభ్యత్వ నమోదు 19 వ తేదీ వరకు చేసుకోవచ్చని, ఇంకా ఎవరైనా సభ్యత్వ నమోదు చేసుకోకపోతే నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## చంద్రశేఖర్ రెడ్డి ని కలిసిన వైసీపీ నాయకులు



నెల్లూరు, మనం న్యూస్ : నెల్లూరు రాంజీ నగర్ ఆఫీస్ లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇంచార్జ్ , ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ని 10 వ డివిజన్ నాయకులు నాగరాజు నాయుడు ఆధ్వర్యంలో పలువురు నాయకులు ,కార్యకర్తలు కలిసి కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన అధ్యక్షులు, కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున పాల్గొన్నారు.

## జనసంద్రంగా మారిన పెన్నా తీరం

(మొదటి పేజీ తరువాయి)

నిమజ్జనం చేసి తమ ఇష్ట దేవతలను కొలుస్తారన్నారు.ముఖ్యంగా జిల్లాలోని తొమ్మిది దేవాలయాలకు చెందిన దేవతమూర్తులు ఇక్కడ ప్రతిష్టించి ప్రత్యేక పూజ లు చేస్తారని చెప్పారు. గొబ్బెమ్మల పండగకు విచ్చేసే భక్తుల కోసం మున్సిపల్ శాఖ ఇరిగేషన్ శాఖ పోలీస్ తదితర శాఖ సమన్వయంతో ఎంతో చక్కగ ఏర్పాట్లు చేశారని అభినందించారు..భవిష్యత్తులో ఈ ప్రాంతాన్ని మరింతగా అభివృద్ధి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. .ఈ కార్యక్రమంలో మంత్రి నారాయణతో పాటు టిడిపి సీనియర్ నాయకులు వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ తాళ్లపాక అనురాధ, కపిర రేవతి నగర అధ్యక్షుడు మావిడాల మధు, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, అన్ని శాఖల ఉన్నతాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.